నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

బుధవారం 15 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 15, 2023
JAGTIAL
పేజీలు : 12
PAGES

# ప్రచారానికి కేటీఆర్

నేడు వేములవాడ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ పర్యటన



వివరాలు 10లో

- వేములవాడ అభ్యర్థి చల్మెడకు మద్దతుగా రాక
- కథలాపూర్‌లో ప్రజా ఆశీర్వాద సభకు హాజరు
- చందుర్తి, రుద్రంగి, వేములవాడ, తంగళ్లపల్లిలో రోడ్‌షోలు
- పూర్తయిన ఏర్పాట్లు

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారాన్ని హోరెత్తిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బుధవారం వేములవాడ నియోజకవర్గానికి వస్తున్నారు. ఉదయం 11గంటలకు జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలోని కాలువ పక్కన మైదానంలో వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ఆధ్వర్యంలో నిర్వహించే కథలాపూర్, మేడిపల్లి మండలాల ప్రజా ఆశీర్వాద సభకు హాజరై ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి, 01.30 గంటలకు చందుర్తి, 2గంటలకు కోనరావుపేట, 3.30గంటలకు వేములవాడ, 6గంటలకు తంగళ్లపల్లి మండలాల్లో రోడ్‌షోలో పాల్గొననుండగా, పార్టీ నాయకులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

**- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14(నమస్తే తెలంగాణ)/ కథలాపూర్**



పెగడపల్లి: ఎల్లాపూర్‌లో ప్రసంగిస్తున్న ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

మల్లాపూర్‌లో ప్రచారంలో 'జై బీఆర్‌ఎస్' అంటూ నినదిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



# బీఆర్ఎస్ హవా

- ప్రచారాన్ని హోరెత్తిస్తున్న శ్రేణులు
- పల్లెపల్లెనా కలియదిరుగుతున్న అభ్యర్థులు
- ఇంటింటా పథకాల వివరణ.. ఓట్ల అభ్యర్థన..
- పెగడపల్లిలో ధర్మపురి అభ్యర్థి కొప్పుల ప్రజా ఆశీర్వాద యాత్ర
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి అనీ, కాంగ్రెస్‌ను నమ్మొద్దని పిలుపు
- అలుపెరుగని కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- కోరుట్ల మండలంలో విస్తృత ప్రచారం
- వేములవాడలో చల్మెడ లక్ష్మీనర్సింహారావు బిజీబిజీ

కోరుట్లరూరల్: మాదాపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల



బీఆర్ఎస్ హవా కొనసాగుతున్నది. ఊరూరా ధూంధాంగా ప్రచారం చేస్తున్నది. ప్రతిపక్షాలు అందుకోలేనంత వేగంగా పల్లెలన్నీ కలియదిరుగుతున్నది. మంగళవారం ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ పెగడపల్లి మండలంలో ప్రజా ఆశీర్వాద యాత్ర చేశారు. ఇంటింటా ఓట్లు అభ్యర్థించి, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమనీ, కాంగ్రెస్‌ను నమ్మొద్దని పిలుపునిచ్చారు. జగిత్యాల అభ్యర్థి డాక్టర్ మాకునూరి సంజయ్ సారంగాపూర్ మండలంలో ప్రచారం చేశారు. ప్రతి పక్షాలను నమ్మితే గోసపడుతామని, ఓటు వేసే ముందు ఆలోచించాలని కోరారు. ఇటు నిత్యం సభలు, సమావేశాలతో స్పీడు మీదున్న కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల కోరుట్ల మండలంలో విస్తృత ప్రచారం చేశారు. స్థానికుడు కావాలా.. స్థానికేతరుడు కావాలా..? ఆలోచించుకోవాలని పిలుపునిచ్చారు. మరోవైపు వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు వేములవాడ రూరల్ మండలంలో, చొప్పదండి అభ్యర్థి సుంకె రవిశంకర్ రామడుగులో కలియదిరిగారు.

**- జగిత్యాల, నవంబర్ 14**



వేములవాడ రూరల్ : వట్టెంలలో వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును సన్మానిస్తున్న గౌడ కులస్తులు, చిత్రంలో సిరిసిల్ల జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

..వివరాలు 10, 12లో

# మోసపోతే గోసపడుతం



రామడుగులో కటింగ్ చేస్తూ వినూత్నంగా ఓటు అభ్యర్థిస్తున్న చొప్పదండి అభ్యర్థి సుంకె రవిశంకర్

- బీఆర్ఎస్ అంటే వెలుతురు..
- కాంగ్రెస్ అంటే చీకటి
- ఏది కావాలో ఆలోచించండి
- సంక్షేమానికి చిరునామా కేసీఆర్
- సబ్బండ వర్గాల ఆర్థికాభివృద్ధికి సీఎం కృషి
- అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్
- రామడుగులో ఎన్నికల ప్రచారం

..వివరాలు 10లో

# ప్రజా సేవకే ఈ జీవితం



- మళ్లీ ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా
- గతంలో రైతు చనిపోతే రూపాయి ఇచ్చినోడు ఉన్నడా..
- కనీసం పంట పెట్టుబడులకైనా సాయం చేసిన్రా..
- ప్రతిపక్షాలను నమ్మితే మళ్లీ మోసపోతం
- ఆలోచించి ఓటేయండి
- జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్ కుమార్
- సారంగాపూర్ మండలంలో విస్తృత ప్రచారం

సారంగాపూర్: పోతారంలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

12లో..